WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

30-12-2024





## గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందజేస్తా

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

గ్రానైట్ పరిశ్రమకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని,దీని అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని,ఇందులో పనిచేస్తున్న వారి సంక్షేమానికి ఎల్లవేళలా అండగా ఉంటానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.

05



## సన్నాలే వేస్తాం

### "పాలేరు" లో యాసంగి వరి నాట్లు షురూ

- నాడు వెలవెల..నేడు జలకళ..
- చెరువులు, కుంటల్లో ఫుల్‌గా నీళ్ళు ఉండటంతో ముమ్మరంగా వరినాట్లు..
- బోనస్ వస్తుండటంతో సన్నాలకే మక్కువ చూపుతున్న రైతులు
- లక్షకు పైగా ఎకరాల్లో సన్నాల సాగులో రైతులు
- వ్యవసాయ ప్రణాళిక సిద్ధమైన అధికారులు

04 పాలేరు, డిసెంబరు29, మహా



## తీపి కబురు!

- తెలంగాణ గ్రామీణ బ్యాంకుల సేవల ప్రారంభం
- పంట రుణాల పెంపు ప్రక్రియ షురూ
- సంక్రాంతికి రైతు భరోసా
- పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ కూడా అప్పుడే

02



02

# ఇండో ఖతర్ వెంచర్‌లొల్లి

### ఖమ్మం జిల్లాలో సంచలనం

- విదేశీ పర్యటనలో ప్రాజెక్టు ఎండి
- వెంచర్ కు బాధితుల తాళాలు
- కొణిజర్ల మండలంలో భూవివాదం

కొణిజర్ల, డిసెంబరు 29, మహా

కొణిజర్ల మండలం పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఇండో ఖతర్‌లో అనేక అనుమానాలు, వివాదాలు చెలరేగాయి. గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ భాగస్వాములు, భూముల యజమానుల ఆందోళనల కారణంగా ఆదివారం ఈ వెంచర్‌కు తాళాలు వేసిన ఘటన చోటు చేసుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ పోలిశెట్టి గిరి పరారీలో ఉన్నతస్థాయి మోసపూరిత చైతన్యం వెలుగుచూసింది.



## ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై ఉద్యమిదాం

**ఖమ్మం డిసెంబర్ 29,మహా:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాలేరు డివిజన్ విస్తృత సమావేశంలో ను న్నా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఏప్రిల్ నెలలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, దానికి కార్యచరణ అన్ని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. పాలేరు డివిజన్ సిపిఎం పార్టీకి బలమైన ఉద్యమ నిర్మాణం కలిగిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో రైతు,కూలీ పోరాటాలు, విద్యార్థి,యువజన, మహిళా, కార్మిక,పోరాటాలు అనేకం జరిగాయని వాటి వారసత్వాన్ని కొనసాగించేందుకు నేటి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకురాలు బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమాలకు రావాలని, ఉద్యమాల్లో మహిళల పాత్ర మరింత పెరగాలని ఆమె సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ బలమైన క్యాడర్ ఉందని, గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం కూడా ఉందని, ప్రధాన ప్రతిపక్షంగా కూడా సిపిఎం పార్టీ ఉందని ఆయన గుర్తు చేశారు. మళ్లీ ఆనాటి ఉద్యమాలు తీసుకొని, మరింత ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు పని చేసి పాలేరు నియోజకవర్గం లో పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, గొడవర్తి నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శీను, మల్లెల సనమంతరావు, మండల కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, కె.వి.రెడ్డి, బెల్లం లక్ష్మి పెండ్యాల సుమతి, వేగినాటి మంగతాయారు లతో పాటుగా పెరుమల్లపల్లి మోహన్ రావు నందిగామ కృష్ణ, ప్రతాప్ నేను వెంకటేశ్వర్లు వడ్లమూడి వెంకటేశ్వర్లు, భూక్య నాగేశ్వరరావు, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, పగిడి కత్తుల నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు, శీలం గురుమూర్తి బిక్కసారి గంగాధర్ తో పాటుగా మరో రెండు వందల మంది పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువులతోనే భూసార పరిరక్షణ



**కామేపల్లి:** సేంద్రియ ఎరువుల వాడ కంతో భూసార పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను అందించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (హైదరాబాద్) శ్యాంసుందర్ అన్నారు. మారుతి అగ్రోటెక్ అండ్ ఫెర్టిలైజర్స్ అన్నదాత కంపెనీ 8 వ వార్షికోత్సవం పండితాపురంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రతి ఒక్కరు భూమిని, భూసారాన్ని కాపాడుకోవాలని అందుకు సేంద్రియ ఎరువుల వినియోగంతోనే సాధ్యమవుతుందన్నారు.కంపెనీ చైర్మన్ ఎ. సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడిని సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. రైతుల అభ్యున్నతే ప్రథమ కర్తవ్యం గా భావించి వ్యవసాయ రంగంలో నిపుణులైన శాస్త్రవేత్తలతో సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నామని తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్లు డైరీలను ఆవిష్కరించారు. పలువురు రైతులను శాలువాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎం తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏబీఎం రాంబాబు, గ్రూప్ లీడర్లు నాగబాబు వీరభద్రం లావణ్య పాల్గొన్నారు.



# తీపి కబురు..!

**ఖమ్మం, డిసెంబరు 29, మహా:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు తీపి కబురును అందిస్తున్నాయి. ప్రధానంగా 2025 సంవత్సరంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించారు. ఒకవైపు రైతు పంటలు సాగు చేసే క్రమంలో పెట్టుబడుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమాన్ని సంక్రాంతి నుంచి అమలు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈ మేరకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా అర్హులైన రైతుల జాబితాను నిబంధనల ప్రకారం తీసుకోనున్నారు. మరోవైపు రైతులకు పంట రుణాల పరిమితిని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు కొత్త సంవత్సరం నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పటివరకు లక్ష రూపాయల వరకే ఇవ్వనున్న బ్యాంకర్లు నూతన సంవత్సర నుండి ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలను అందజేయనున్నారు. వీటితో పాటుగా ఇప్పటివరకు ఉమ్మడి రాష్ట్రాల్లో ఒకే బ్యాంకు గా చలామణిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ జనవరి ఒకటి నుండి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరు మీద ప్రజలకు సేవలందించనుంది. అదలా ఉండగా గత ఏడాదికాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంచాయితీ సమరానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేయనుంది. సంక్రాంతి తర్వాత స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రిజర్వేషన్ ప్రక్రియలో అధికార యంత్రాంగం తలమునకలైంది. వీటితో పాటుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు జనవరి నెల నుంచి ఇందిరమ్మ గృహ నిర్మాణం, వృద్ధాప్య పింఛన్లు తదితర సంక్షేమ పథకాలు ప్రారంభం కానున్నాయి. వీటిలో ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం ఎప్పుడు అందిస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పై నియమ నిబంధనలు ఖరారు చేసింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల 45 వేల మంది రైతులకు రైతు భరోసా ద్వారా ఆర్థిక సాయం అందనుంది. పది ఎకరాల లోపు పంటలను సాగు చేసే రైతులందరికీ ఆర్థిక సాయం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. సర్వే నెంబర్లు, రైతుల పేర్లు విస్తీర్ణం వంటి తదితర అంశాలను పరిగణలో తీసుకొని వాటికి సంబంధించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయి నుంచి తీసుకునేందుకు ఇప్పటికే ఆదేశాలు అందజేశారు. ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగం రైతుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయనుంది. సాంకేతిక పరికరాల సహాయంతో సాగుభూములను గుర్తించి ఆర్థిక సహాయం అర్హులైన రైతులకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా అర్హుల గుర్తింపునకు పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేస్తే వివిధ వర్గాలకు చెందినవారికి భారీ సంఖ్యలో కోతపడటం ఖాయమైంది. కుటుంబంలో ఎంతమంది రైతులు ఉన్నా సరే, ఒక్కరికి మాత్రమే పెట్టుబడి సాయం అందుతుందా... కుటుంబంలో ఏ ఒక్కరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులు, లాయర్లు, ఇంజినీర్లు, డాక్టర్లు, ఆదాయపు పన్ను చెల్లించేవారు ఉన్నా ఆ కుటుంబం మొత్తానికి రైతు భరోసా ఇస్తారా... లేదా అనే విషయంపై కూడా ప్రభుత్వం ప్రణాళికలను ఇప్పటికే సిద్ధం చేసింది. అయితే సాగుచేసిన భూములకే రైతు భరోసా నిధులు అందజేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ రైతు భరోసా నిధులు అందే వరకు ఎటువంటి నిబంధనలు అమలు చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లుగా పంట రుణ పరిమితి రెండు లక్షల వరకు చేయడంతో పెట్టుబడి కోసం ఇబ్బంది పడుతున్న రైతులకు కాస్త ఊరట లభించింది. ఖమ్మం జిల్లాలో ప్రధానంగా డిసిసిబి, పిఏసిఎస్, గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంకులో రైతులకు వివిధ రకాల రుణాలు అందజేస్తున్నాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది రైతులకు 255 బ్యాంకులు రైతు సేవలో నిమగ్నమయ్యాయి. ఎటువంటి షరతులు లేకుండా పంట పెట్టుబడి కోసం రెండు లక్షల రూపాయల వరకు రుణాలు వెసులుబాటు కల్పించడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. దీంతో పాటుగా ఉమ్మడి తిరిగి రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గా పేరు వుండి 1970 సంవత్సరం నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 100 శాఖలతో దాదాపు పది లక్షల మందికి పైగా రైతులకు, మరో 12 లక్షల మంది రకరకాల కస్టమర్లకు సేవలందిస్తున్న ఆ బ్యాంక్ ఇకనుంచి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ జిల్లా ప్రజలకు సేవలు అందించనుంది. ఖమ్మం జిల్లా పరిధిలో 58 బ్రాంచీలతో విస్తరించి ఉన్న ఈ బ్యాంక్ జనవరి ఒకటి నుండి ఖాతాదారులకు కొత్త తరహా సేవలు అందించేందుకు సిద్ధమవుతుంది.

### జనవరి మొదటి వారంలోనే భూభారతి సేవలు

ఎన్నో ఏళ్లుగా రైతులను నిలువునా ముంచిన ధరణి పోర్టల్ కనుమరుగు కావడంతోపాటు దాని స్థానంలో భూభారతి కూడా జనవరి నుండి అందుబాటులోకి రానుంది. భూభారతి పోర్టల్ కు సంబంధించి ప్రభుత్వం అవసరమైన సాఫ్ట్వేర్ ని కూడా సిద్ధం చేసింది. గత అసెంబ్లీ సమావేశంలో ధరణిని రద్దు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులకు సంబంధించిన భూములన్ని భూభారతి ఆర్ వో ఆర్ చట్టం ద్వారా పదిలంగా ఉంటాయని ప్రభుత్వం శపథం చేయడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు వారి భూములను కాపాడుకునేందుకు చేసిన పోరాటానికి భూభారతి ద్వారా ఉపశమనం లభించినట్లయింది.



### నీరుగారుతున్న నిషేధం

మున్సిపాలిటీతో పాటు పలు పంచాయతీలలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. పట్టణంలో ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికి వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పాలిథీన్ కవర్లు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ హెూల్‌సేల్ షాపులపై ఇంతవరకు అధికారులు దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. కిళ్ళీ కొట్టు నుంచి సూపర్ మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతంలో ఒకటి, రెండు సార్లు ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వ్యాపార సంస్థల పై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానాలు విధించారు. అప్పట్లో కొంత తగ్గుముఖం పట్టినా.. ఆ తర్వాత అధికారులు పట్టించుకోక పోవడంతో తిరిగి ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో పట్టణ వీధులు, మురుగు కాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి.

# ప్లాస్టిక్ భూతం

- ప్లాస్టిక్‌పై నియంత్రణ కరువు
- నీరుగారుతున్న నిషేధం
- విచ్చలవిడిగా వినియోగం
- పర్యావరణంపై తీవ్ర ప్రభావం
- ప్రమాదంలో ప్రజా ఆరోగ్యం
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు

**నాజూగ్గా ఉందని, ఉచితంగా వస్తుందని, తేలికపాటిదని పాలిథిన్ కవర్ల వాడకానికి ప్రజలు అలవాటు పడిపోయారు. ఖాళీ చేతులతో వెళ్లడం ఎలాంటి వస్తువునైనా పాలిథిన్ కవర్లలో తెచ్చుకోవడం పరిపాటిగా మారిపోయింది. అయితే పొంచి ఉన్న పెను ప్రమాదాన్ని ఎవరూ గుర్తించ లేకపోతున్నారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు ప్లాస్టిక్ వాడకం కూడా ఒక కారణమని విద్యావంతులకు తెలుసు. అయినప్పటికీ దీని వాడకం ఆగడం లేదు. నిషేధం అమలులో ఉన్నప్పటికీ వినియోగం తగ్గడం లేదు. ఫలితంగా మనుషులతో పాటు మూగ జీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయి.**

మణుగూరు,మహా

### పర్యావరణంపై తీవ్ర ప్రభావం

ప్లాస్టిక్ వ్యర్థాలను కొందరు వ్యాపారులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పారేస్తున్నారు. మురుగు కాల్వల్లో వేయడం వల్ల నాలాలకు అడ్డంపడి మురుగు రోడ్లపైకి చేరుతోంది. కల్వర్టులకు అడ్డంగా చేరి వర్షం వస్తే రోడ్లు చెరువుల్లా మారు తున్నాయి. దుకాణదారులు డ్రైనేజీలపై బండలు వేయడం, వాటి కింద ప్లాస్టిక్ ఇరుక్కుపోయి పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం నిషేధం ఉన్నా.. అమలు చేయడంలో పురపాలక, పంచాయతీ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి.

### పెరిగిన ప్లాస్టిక్ వినియోగం..

పట్టణం రోజు రోజుకూ దినదినాభివృద్ధి చెందుతోంది. ఈ క్రమంలో వ్యాపారాలు పెరిగిపోయాయి. దీంతో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. గ్రామాల్లో, పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను కిరాణం, వర్తక వాణిజ్య వ్యాపారులు తమ నిత్య లావాదేవీల్లో ప్లాస్టిక్‌ను అడ్డు అదుపు లేకుండా వినియోగిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుంది. 75 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వ్యాపారులు గ్రామాల్లో, పట్టణంలో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రజలు వాటిని వినియోగిస్తున్నారు. కోనుగోళ్లు, అమ్మకాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



### మృత్యువాత పడుతున్న మూగజీవాలు

ప్రజలు వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై డేయడంతో అవితిన్న మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు తిండిసరిగా దొరకక పోవడంతో ప్రజలు పడేసేకవర్ల లోని పండ్లను తినేందుకు వచ్చి పండ్లతో పాటు కవర్‌ను తింటున్నాయి. పశువుల కడుపులోకి వెళ్లిన ప్లాస్టిక్ విషంగా మారి మృత్యువాత పడటం ఆందోళనకు గురి చేస్తున్నాయి.

## గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు అందుకున్న శంకరమ్మ



**కొత్తగూడెం, డిసెంబర్ 29, మహా :** ది అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం రాజమహేంద్రవరంలోని హెూటల్ రివర్ బే నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత ది అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యావేత్తగా, సామాజిక వేత్తగా చేస్తున్నా రోగుల పట్ల చూపిస్తున్న ఆప్యాయతను శ్రద్ధను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మెడికల్ బడికల శంకరమ్మకు గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు 2024 అంతర్జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, విద్యా వేత్త డా. మహాలక్ష్మి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ, నలుగురికి గాయాలు



**పాలేరు, డిసెంబర్ 29,మహా:** రెండు కార్లు ఢీ కొట్టుకోగా నలుగురికి గాయాలైన సంఘటన ఆదివారం జీళ్ళచెరువు గ్రామంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం జీళ్ల చెరువు సమీపంలోని జాతీయ రహదారి ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంతో అదుపు తప్పిన కారు డివైడర్‌ను ఢీకొని ఫల్టీ కొట్టడంతో మరో కారును ఢీ కొట్టింది. ఈ ఘటనలో రెండు కార్లలో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారు కోదాడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 18 డివిజన్ మాజీ కౌన్సిలర్ ఉప్పుగళ్ల శ్రీనివాసరావు కుడికాలు ఫ్రాక్చర్ వెంటనే స్థానికులు ఖమ్మం లో జాబిశెట్టి హాస్పిటల్ కి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ లో గల సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రహదారిపై పెరుగుతున్న ప్రమాదాలు వాహనదారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

## ఏలూరులో వాకర్స్ ఇంటర్నేషనల్ నడక పోటీల్లో ఖమ్మం ప్రతిభ



**ఖమ్మం సిటి, డిసెంబర్ 29, మహా:** ఏలూరులో నిర్వహించిన వాకర్స్ ఇంటర్నేషనల్ 33వ వాకర్స్ కన్వెన్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన 1.5 కి.మీ నడక పోటీల్లో ఖమ్మం నుంచి పాల్గొన్న నడక సాధకుల కమిటీ విజయం సాధించి విజయదుందుభి మోగించింది. ఈ పోటీల్లో మొత్తం మూడు పతకాలు సాధించిన ఖమ్మం గ్రూప్ తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది.

## బిజెపీ ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి



**నేలకొండపల్లి, డిసెంబర్ 29 మహా :** బీజేపీ ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...రాష్ట్ర, జిల్లా కమిటి ఆదేశాల మేరకు మండలం లోని అన్ని బూత్ కమిటీలను నియమించటం జరిగిందని అన్నారు. మండలం లోని పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.

మహా పత్రిక
ANN తెలుగు

## సిపిఐ(ఎం) సానుభూతిపరురాలు సరస్వతికి నివాళి



**ముదిగొండ డిసెంబర్ 29(మహా న్యూస్ ):** మండల పరిధిలో పెద్దమండవ గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సానుభూ తిపరురాలు అనుముల సరస్వతి(80) అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందింది. సిపిఐ(ఎం) మండల కార్యదర్శి వర్గసభ్యులు టీఎస్ కళ్యాణ్,మండల సీనియర్ నాయకులు కందిమల్ల తిరుపతి,మాదారపు సత్యనారాయణ, మరికంటి వెంకన్న మృతురాలు సరస్వతి నివాసాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి ఆదివారం పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు.మృతురాలు సరస్వతికి భర్త,ఒక కూతురు,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మాదారపు శ్రీనువాసరావు,నాయకులు కె ముత్తయ్య,యడ్లపల్లి నరసింహారావు,తాళ్లూరి రామనాథం,కందిమల్ల రామారావు,అనుముల నాగేశ్వరరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు మృతదేహానికి ఘన నివాళి



**బోనకల్,డిసెంబర్29,మహా:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నారపోగు వెంకటేశ్వర్లు కు పలువురు మండల నాయకులు ఘన నివాళులర్పించారు.కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ శనివారం రాత్రి నారపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించారన్న వార్త తెలుసుకొని, వారి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు. నారపోగు వెంకటేశ్వర్లు మృతదేహానికి మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ ఘన నివాళులర్పించారు.

## విజయవంతమైన కంటి వైద్య శిభిరం



**నేలకొండపల్లి, డిసెంబర్ 29 మహా:** మండల కేంద్రంలో స్థానిక భక్తరామదాసు సర్వీస్ సోసైటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిభిరం విజయ వంతమైంది. వివిధ గ్రామాల నుంచి మొత్తం 250 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 60 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వైరా లోని కంటి ఆసుపత్రి ఆపరేషన్ చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, గంజికుంట్ల వెంకన్న, దండా రవీంద్రబాబు, గెల్లా జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి



**ఖమ్మం సిటి, డిసెంబర్ 29, మహా:** ఖమ్మం జిల్లా యాద´వుల కు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలని, గొర్రెల పెంపకం దారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని,ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రచారాలకు ఉపయోగించుకొని, యాదవులకు ఎన్నో వాగ్దానాలు చేయడం జరిగిందని, ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మాట తప్పి, అవసరం తీరాక తెప్ప తగలేసినట్లుగా చేస్తే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, రాబోయే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని, హెచ్చరించారు.



### సన్నరకాలకే ప్రియార్టీ ఇస్తున్నారు

మండలంలో25వేల ఎకరాల్లో వరి సాగవు తుంది. ప్రణాళికను రూపొందించి ప్రభు త్వానికి పంపించాం. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా విత్తనాలను అందుబాటులో ఉంచా ము. రైతులకు కావలసిన ఎరువులను ఇప్పటికే అందుబాటులో ఉంచాము. ఎక్కువగా రైతులు సన్నరకం సాగు చేస్తున్నారు. 80శాతం మంది రైతులు సన్నాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.

**రామడుగు వాణి, కూసుమంచి మండలం వ్యవసాయ శాఖ అధికారి**

# సన్నాలే వేస్తాం..

### "పాలేరు"లో యాసంగి వరి నాట్లు షురూ

### నాడు వెలవెల..నేడు జలకళ.. నీళ్ళు ఉండటంతో వరినాట్లు..

### బోనస్ వస్తుండటంతో సన్నాలకే మక్కువ

### లక్షకు పైగా ఎకరాల్లో సన్నాల సాగులో రైతులు..

### వ్యవసాయ ప్రణాళిక సిద్ధమైన అధికారులు

**యాసంగి వరి నాట్లు సీజన్ షురూ అయ్యింది..పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా వరినాట్లు జోరందుకున్నాయి. రైతులందరు వరినాట్లు వేసే పనిలో నిమగ్నమైయ్యారు.. ఒక వైపు జలాశయం, చెరువులు, కుంటల్లో నీళ్ళు నిండుకుండను తలపిస్తుండగా, మరోవైపు వరి కోతలు పూర్తి కావడంతో రైతులు యాసంగి వరినాట్లు వేసే పనిలో బిజిబిజీగా మారిపోయారు.. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో సందడి నెలకొంది. మరో వైపు ఎక్కువ మంది రైతులు సన్నాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. వర్షాకాలంలో సన్నాలను రైతులు ఎక్కువ మంది సాగు చేయగా ఎక్కువ దిగుబడి రావడంతో పాటు ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో యాసంగి లో కూడా రైతులు సన్నాలపై దృష్టి సారించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఏడాది యాసంగి పంట సాగులో 80శాతం మంది రైతులు సన్నాలే సాగు చేస్తుండటం గమనార్హం.**

**పాలేరు, డిసెంబర్ 29,మహా**

**పా**లేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో యాసంగి సీజన్ లో వరినాట్లు ప్రారంభమైయ్యాయి. ఒక వైపు వానా కాల వరి పంటను కోతల్లో నిమగ్నమైన రైతులు, ఆ ధాన్యం విక్రయాలు చేసు కుంటూనే, మరో వైపు వరినారుమళ్ళలో ధాన్యం చల్లుకుని నారును పెంచుకున్నారు. చాలా చోట్ల వరిమడ్లు సిద్ధం కావడంతో రైతులు వేగవంతంగా నాట్లు వేస్తు న్నారు. మరో వైపు కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం ను విక్రయించే పనిలో నిమగ్నమైన రైతులు, వరినాట్లు వేసేందుకు సిద్ధమైయ్యారు.. నియోజ కవర్గంలోని పాలేరు జలాశయం ఎగువ, దిగువ, ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలు, బావులు కింద రైతులు వరినాట్లు వేసేందుకు సిద్ధమైయ్యారు. చాలా చోట్ల వరినాట్లు ఊపందు కున్నాయి.

### ముమ్మరంగా వరినాట్లు..

**పా**లేరు నియోజకవర్గంలో యాసంగి పంటల సీజన్ షురూ అయ్యింది.. అన్ని గ్రామాల్లో వరినాట్లు జోరందుకున్నాయి. ఒక వైపు వరినాట్లు వేస్తుండగా , మరో వైపు మొక్కజొన్న, పెసర పంటలతో పాటు కూరగాయలు సాగు జోరందుకుంది. మాగాణి భూములలో వరినాట్లు వేస్తుండగా, మెట్ట భూముల్లో మొక్కజొన్న, జొన్న, వేరు శనగా పంటలను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా మెట్ట, ఇసుక నేల, ఎర్రచెక్క నేలలో మొక్కజొన్న, వేరు శనగా పంటలను రైతులు ఎక్కువ చేస్తున్నారు. అలాగే మగాణీ భూములలో చెరువు ఎగువ, దిగువలలో వరినాట్లు జోరందుకున్నాయి.

### బీజీబీజీగా రైతులు..కూలీలు

**ని**యోజకవర్గ వ్యాప్తంగా వరినాట్లు జోరందుకోవడంతో రైతులు, కూలీలు క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నారు. పొద్దుగాల 5గంటలకు చేలకు వెళు_న్న రైతులు, కూలీలు రాత్రి 7గంటల వరకు అక్కడే ఉంటూ వరినాట్లు వేసే పనిలో నిమగ్నమవుతున్నారు. ట్రాక్టర్ ద్వారా వరిమడ్లు దున్నడం, అరకలతో కరికట్టు చేయడం లాంటి పనుల్లో రైతులు బిజీగా మారితే, కూలీలు వరినాట్లు వేస్తు బిజీగా మారిపోయారు.

### సున్నాలకే రైతులు మొగ్గు..

ఈ ఏడాది రైతులు సన్న రకాల సాగుపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఒక వైపు చెరువులు, కుంటల్లో నీళ్ళు పుష్కలంగా ఉండటం తో పాటు భూమిలో జలాలు ఉండటంతో రైతులు స్నానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతే కాకుండా వానాకాలంలో సన్న రకాల వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటించడంతో పాటు రూ.2330 మద్దతు ధరను కల్పించింది.

### నాడు వెలవెల.. నేడు జలకళ..

**రా**ష్ట్రంలో అన్ని జలాశయాలలో జలాలు పుష్కలంగా నీళ్ళు ఉండటంతో పాటు చెరువులు, కుంటలు, జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉన్నాయి. బావుల్లో, బోర్ల కు జలాలు పెరిగాయి. 20అడుగుల్లో నీళ్ళు ఉండటంతో బోర్లు కూడా బాగా పోస్తున్నాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు లో పుష్కలంగా నీళ్ళు ఉండటంతో పాలేరు రిజర్వాయర్ కు సాగునీటి సరఫరా జరుగుతుంది.

FOLLOW: @ANNTELUGU
30-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## అమృత వర్షిణి జయరాజుకు భారత సాహితీ రత్నపురస్కారం



**ఖమ్మం రూరల్ , డిసెంబర్ 29, మహా:** రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు స్కూల్ అసిస్టెంట్ అమృత వర్షిణి జయరాజుకు భారత సాహితీ రత్న పురస్కారం 2024 కు లభించింది. ఆదివారం ముదిగొండ మండల కేంద్రంలో “పుడమి సాహితి వేదిక తెలంగాణ–“6 వార్షికోత్సవం సందర్భంగా పుడమి రత్న జాతీయ విశిష్ట సేవ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ రంగంలో ఎనలేని సేవలు అందిస్తున్న అమృత వర్షిణి జయరాజు కు ఈ పురస్కారం లభించింది. వీరు పలు నాటికలు గేయాలు కవితా సంపుటికలు రచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భక్త రామదాసు పదో తరం వంశీయులు కంచర్ల శ్రీనివాస్ రావు. పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ చలమల హైమావతి పుడమి సాహిత్య వేదిక అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి , చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.

## గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందజేస్తా



**ఖమ్మం సిటి, డిసెంబర్ 29, మహా:** గ్రానైట్ పరిశ్రమకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని,దీని అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని,ఇందులో పనిచేస్తున్న వారి సంక్షేమానికి ఎల్లవేళలా అండగా ఉంటానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఈ జిల్లాలోని గనుల నుంచే ఢిల్లీలో ఉన్న పోలీస్ జాతీయ స్మారక మ్యూజియానికి, ఇండియా గేట్ వద్ద నెలకొల్పిన సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గ్రానైట్ ను అందజేయడం జరిగిఉదని,ఇది మనందరికి గర్వ కారణమని ఎంపీ రవిచంద్ర వివరించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీ వద్దిరాజుకు అసోసియేషన్ ప్రముఖులు వెంపటి ఉపేందర్, ఎస్కే జానీ, నవీన్ కుమార్, ఫణిశేఖర్ రెడ్డిల నాయకత్వాన పూలుజల్లి ఘన స్వాగతం పలికారు. ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు,కార్యక్రమం అనంతరం ఆయన అసోసియేషన్ ప్రముఖులతో కలిసి భోజనం చేశారు.

## అన్నం సేవ ఫౌండేషన్‌లో అఖండ నిర్మాత జన్మదిన వేడుకలు



**ఖమ్మం సిటి, డిసెంబర్ 29, మహా:** ఖమ్మం అన్నం సేవ ఫౌండేషన్‌లో ద్వారక క్రియేషన్స్ అధినేత, అఖండ నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు అభిమానుల సంఘం నాయకుడు ఆర్. నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించగా, 300 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. నాగన్న మాట్లాడుతూ, మిర్యాల రవీందర్ రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి, పేదల కోసం ఆర్థిక సహాయం, విద్యా అవకాశాలు కల్పిస్తూ ద్వారక ట్రస్టు ద్వారా అనేకమందిని ఆదుకుంటున్నారని ప్రశంసించారు. అలాగే ద్వారక స్టీల్ ద్వారా వేల మందికి ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి మిర్యాల రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ఫౌండేషన్‌లోని సభ్యులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. ప్రసాద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ట్రాఫిక్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**ఖమ్మం క్రైమ్, డిసెంబరు 29, మహా:** ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషయల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మూడు రోజుల శిక్ష విధించారు. తాజాగా జరిగిన తనిఖీల్లో నగరానికి చెందిన ఆటో డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడటంతో అతనికి శిక్షతో పాటు మరికొందరికి రెండు నుండి మూడు వేల రూపాయల జరిమానాలు విధించారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు ప్రకారం, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నదని, ప్రమాదాలకు ప్రధాన కారణంగా మద్యం మత్తు నిలుస్తుందని తెలిపారు.

# భూవివాదం

## కొణిజర్ల మండలంలో ఘటన... ఇండో ఖతర్ వెంచర్‌కు తాళాలు

**కొణిజర్ల, డిసెంబరు 29, మహా:** కొణిజర్ల మండలం పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఇండో ఖతర్‌లో అనేక అనుమానాలు, వివాదాలు చెలరేగాయి. గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ భాగస్వాములు, భూముల యజమానుల ఆందోళనల కారణంగా ఆదివారం ఈ వెంచర్‌కు తాళాలు వేసిన ఘటన చోటుచేసుకుంది. మేనేజింగ్ డైరెక్టర్ పోలిశెట్టి గిరి పరారీలో ఉన్నతస్థాయి మోసపూరిత చైతన్యం వెలుగుచూసింది. ఇండో ఖతర్ వెంచర్‌లో భాగస్వాములుగా ఉన్న ముళ్ల కిషోర్, మక్కేన రాము, కర్నాటి శరత్, గొడవర్తి నాగేశ్వర్రావు తదితరులు తమ భూముల అభివృద్ధి కోసం వెంచర్‌కు మద్దతు ఇచ్చారు. ప్రాజెక్టులో తమ పెట్టుబడులు పునరుత్పత్తి చెందుతాయనే ఆశతో ఈ డెవలపర్స్ ప్రాజెక్టులోకి ప్రవేశించారు. అయితే, గిరి పరారైన తర్వాత ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఆదివారం, తీవ్ర ఆవేదనలో ఉన్న బాధితులు ఇండో ఖతర్ వెంచర్‌కు తాళాలు వేసిన ఘటనకు పాల్పడ్డారు. వెంచర్ వద్ద ఆందోళనకారులు పెద్ద సంఖ్యలో గుమిగూడి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ గిరి మోసపూరిత చర్యలకు పాల్పడి పరారయ్యాడనే ఆరోపణలతో వినియోగదారులు భయాందోళనలో పడ్డారు. ఈ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన కొంతమంది రైతులు కూడా ఈ ఘటనపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. భూముల విలువ



నష్టం చెందడమే కాకుండా, అభివృద్ధి పనులు నిలిచిపోయినందుకు రైతులు ఆందోళన చెందుతున్నారు. మోసానికి సంబంధించి ఎలాంటి న్యాయం జరగదనే భయం రైతులను వెంటాడుతోంది. భూమి యజమానులు, డెవలపర్స్, వినియోగదారులు గిరి పై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మోసం, ఆర్థిక నష్టం, ప్రాజెక్టు పూర్తి చేయడంలో విఫలం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. బాధితులు ప్రాజెక్టు నిర్వహణలో సక్రమతలను కోర్టులో ప్రస్తావించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ జోక్యం అవసరం ఉంది. భూముల విలువను రక్షించడం, మోసపూరిత ప్రణాళికలను అరికట్టడం వంటి చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### ఖమ్మం చేరనున్న ఇండోఖతర్ ప్రాజెక్టు ఎండీ

ఇండోఖతర్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ పోలిశెట్టి గిరి ఈనెల 13వ తేదీ కుటుంబ సభ్యులతో విదేశీ పర్యటనలో భాగంగా యూరప్ ట్రిప్‌కు వెళ్లారు. పర్యటనను విజయవంతంగా ముగించుకుని ఈరోజు హైదరాబాద్‌కు చేరుకున్నారు. సోమవారం ఉదయం ఖమ్మం రానున్నట్లు సమాచారం. యూరప్ పర్యటన తర్వాత ఆయన ప్రాజెక్టు పనులపై సమీక్ష చేపట్టనున్నారు. ఖమ్మం లోని ఉద్యోగులు, అధికారులు ఆయన రాక కోసం సిద్ధమవుతున్నారు.

### ఈ ప్రాజెక్టుపై మరింత విచారణ అవసరం

ఇండో ఖతర్ వెంచర్‌పై జరిగిన మొదటి చర్య అయిన తాళాలు వేయడం, నష్టానికి గురైన వారందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం జరిగింది. కానీ, ఈ సంఘటన తరువాత ఈ ప్రాజెక్టుపై మరింత విచారణ అవసరం ఉంది. ఈ ఘటన కొణిజర్ల మండల ప్రజలకు, విభజనలో ఉన్న భూమి యజమానులకు గుణపాఠంగా నిలుస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం అత్యవసరమని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఐక్యత ఆనందాన్ని పంచుతుంది

**బోనకల్, డిసెంబర్ 29, మహా :** ఆస్తి అంతరాలను పెంచితే ఐక్యత ఆనందాన్ని పంచుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన ఇంప్రూవ్ యువర్ డే అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో వక్త పల్లా కొండలరావు మాట్లాడుతూ సమాజంలో అనేక అనర్థాలకు డబ్బే కారణమన్నారు. సంపద ఉన్నవాడిని గొప్పగా చూడడం వల్ల మనుషుల మధ్య మానవీయ సంబంధాలు తగ్గిపోతున్నా యన్నారు. దోపిడీ, అంతరాలు లేని అత్యున్నత మానవ విలువలు కలిగిన వర్గ రహిత సమాజం నిర్మించడం కమ్యూనిస్టులకే సాధ్యం అవుతుందని చెప్పారు. వర్గ రహిత సమాజం కలకాదని అందరూ కలిసి పోరాడి సాధించుకోవలసిన మహోన్నత మానవ సమాజమన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, మర్రి తిరుపతిరావు, గురవయ్య, పిల్లలమర్రి అప్పారావు, బొప్పాల అజయ్, బోయినపల్లి పున్నయ్య, కొండేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





## ఈ పంచాయతీ ఆపరేటర్లను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**చింతకాని, డిసెంబర్ 29 , మహా:** తెలంగాణ రాష్ట్ర ఈ పంచాయతీ ఆపరేటర్లకు శ్రమకు తగిన ప్రతిఫలం అందడం లేదని, ఉద్యోగ భద్రత ఎండమావులుగానే కనిపిస్తుందని.. ప్రమాదవశాత్తు అకాల మరణం పొందిన వారి కుటుంబాల జీవనం అగమ్య గోచరంగా మారుతున్నాయని, ప్రభుత్వాలు బాధ్యతయుతంగా తమను ఆదుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అభివర్ణించారు. చింతగాని మండలంలో ఈ పంచాయతీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బుద్ధ ప్రదీప్ కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా.. ఆదివారం అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మృతుడి ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి 60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖలో ముచ్చగట్టంగా పనిచేసే తమను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాలోత్ సందీప్, రాష్ట్ర ట్రెజరర్ దోనపర్తి ప్రణీత్ కుమార్, ఆ జిల్లా అధ్యక్షులు చెన్నారావు, జిల్లా డిపిఎం నరేష్ లతోపాటు పలువురు ఆపరేటర్లు,, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.